సంపుటి :02 సంచిక :72 పేజీలు :05

వెల ₹5

అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

బుధవారం 30, ఏప్రిల్ 2025

ఉష్ణోగ్రతలు

కనిష్టం : 27

గరిష్టం : 39

## దేశవ్యాప్తంగా కులగణన

- కేంద్ర క్యాబినెట్ సంచలన నిర్ణయం
- కాంగ్రెస్ విజయమన్న పీసీసీ చీఫ్, మంత్రులు..

05



## కేసీఆర్‌కు ఆ హక్కులేదు

- ప్రతిపక్షం కూడా బలంగా ఉండాలి
- మరో పదేండ్లు మాదే అధికారం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాట్ హాట్ కామెంట్స్

05



భూపాలపల్లి చెల్పూర్ వద్ద గల కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ (కేటీపీపీ)లో వివిధ స్థాయిల ఇంజనీర్లు పలువురు పాతుకపోయారు. కేటీపీపీలోని ఆయా విభాగంలో సుదీర్ఘకాలం నుంచి కీలకమైన స్థానాల్లో తిష్ట వేశారు. అన్నీ తామై తమ దారి రహదారి అనే రీతిలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. కేటీపీపీలో విద్యుత్తు ఉత్పత్తి మొదలైనప్పటి నుంచి కొందరు ఇంజినీర్లు ఇక్కడే పనిచేస్తుండగా.. మరికొందరు ఇంజనీర్లు దశాబ్దానికిపైగా కేటీపీపీలో విధులు నిర్వహిస్తున్నారు. వీరిలో కొందరిపై తమ స్వప్రయోజనాల కోసం విద్యుదుత్పత్తిసంస్థ (జెన్ కో)కు నష్టం కలిగిస్తున్నారని, అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలు వచ్చాయి. కొన్ని విభాగాల్లో సదరు ఇంజనీర్లపై వచ్చిన ఆరోపణల మేరకు సంస్థ విచారణ కూడా చేపట్టింది. అంతేకాదు అదనపు ఆదాయం కోసం కొందరు ఇంజనీర్లు రియల్ ఎస్టేట్ బిజినెస్ చేస్తున్నారనే ఫిర్యాదులూ ఉన్నాయి. స్థాన చలనం లేని ఇంజనీర్లు కొందరు ఒకే పోస్టులో ఏళ్ల తరబడి కొనసాగుతుండటం విశేషం. కేటీపీపీలో కిందిస్థాయిలోని ప్లాంట్ అటెండెంట్ (పీఏ), జూనియర్ ప్లాంట్ అటెండెంట్ (జేపీఏ)లను బదిలీ చేస్తున్న సంస్థ చాలా కాలంగా ఇక్కడ పనిచేస్తున్న ఇంజనీర్లను ట్రాన్స్ ఫర్ చేయకపోతుండటం చర్చనీయాంశమైంది. తాజాగా జెన్ కో సీఎండీగా హరీష్ నియామకమైన నేపథ్యంలో కేటీపీపీలో పాతుకుపోయిన ఇంజనీర్ల బదిలీ అంశంపై మరోసారి చర్చ తెరపైకి వచ్చింది. ఈ క్రమంలో సుదీర్ఘకాలం నుంచి కేటీపీపీలో తిష్ట వేసిన ఇంజనీర్ల వ్యవహారంపై 'అక్షరదర్బార్' లో వరుస కథనాలు.

- అక్షరదర్బార్, వరంగల్

05



# తిష్ట !

- కేటీపీపీలో పాతుకుపోయిన పలువురు ఇంజనీర్లు
- విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమైనప్పటి నుంచీ కొందరు ఇక్కడే
- దశాబ్దానికిపైగా ఒకే స్థానంలో మరికొందరు
- అన్నీ తామై వివిధ విభాగాల్లో ఇష్టారాజ్యం
- స్థానచలనం లేని ఇంజినీర్లపై ఆరోపణలు.. విచారణ
- అదనపు ఆదాయం కోసం కొందరు 'రియల్' బిజినెస్
- తాజా పరిణామాలతో 'అక్షరదర్బార్'లో వరుస కథనాలు

మరిన్ని వివరాలు రేపటి సంచికలో..



# అనుభవించు రాజా !

- లక్నవరంలో టూరిజం మేనేజర్ ఇష్టారాజ్యం
- కన్సల్టెన్సీ వ్యక్తిగా ఇక్కడ ఆంధ్రావాలా విధులు

ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని ప్రఖ్యాత పర్యాటక కేంద్రమైన లక్నవరంలో టూరిజం ఆఫీసర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడనే ఆరోపణలొస్తున్నాయి. ఇక్కడ మొదటి ఐలాండ్ వద్ద మేనేజర్ తాను ఆడింది ఆట.. పాడింది పాటగా విధులు నిర్వహిస్తున్నారనే ఫిర్యాదులున్నాయి. కన్సల్టెన్సీ వ్యక్తిగా రెండేళ్లుగా పనిచేస్తున్న ఆంధ్రాకు చెందిన ఈయన.. ఈ సంస్థలో రాష్ట్రంలోనే తన స్థాయిలో మరెవరికీ లేనంతగా రూ.50 వేల వేతనం పొందుతున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం, టూరిజం కార్పొరేషన్‌లో పెద్దస్థాయిలో తనకున్న పరిచయాలతో అనుభవించు రాజా... అన్న రీతిలో డ్యూటీలో జల్సా చేస్తున్నారు. ఇప్పటికే నష్టాల్లో ఉన్న టూరిజం సంస్థను మరింత నష్టాల్లోకి నెట్టేలా వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది. ఈ క్రమంలోనే స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి సీతక్క మేనేజర్ పని తీరు బాగోలేదని టూరిజం కార్పొరేషన్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అయినా ఇప్పటికీ ఆయనపై ఎలాంటి చర్యలు లేకపోవడం చర్చనీయమైంది.

- అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

02

- రాష్ట్రంలోనే సంస్థలో ఎవరికీ లేనంతగా వేతనం
- మొదటి ఐలాండ్‌లో సార్ ఆడిందే ఆట.. పాడిందే పాట
- ఆన్‌లైన్‌లో చూపకుండా ఓ గదిలో బస.. దీని చార్జి రోజుకు రూ.3 వేలు
- ప్రతిరోజు స్పీడ్ బోట్‌లో మూడో ఐలాండ్‌కు ట్రిప్స్
- బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్ కోసం వేళాపాల లేకుండా వాడకం
- సాధారణ ప్రయాణికులకు ఒక్క ట్రిప్పునకు రూ.350
- సిబ్బందితోనూ దురుసు ప్రవర్తన..
- ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన మంత్రి సీతక్క

# ఏయ్ బిడ్డా.. ఇది నా అడ్డా !

## ఆపరేషన్ కగార్‌లో కీలక ఘట్టం ఆవిష్కృతం



- భద్రతా బలగాల ఆధీనంలోకి కర్రెగుట్టలు !
- జాతీయ జెండా ఎగురువేసి సంబురాలు
- అగ్రనేతలే లక్ష్యంగా తొమ్మిది రోజులుగా ముమ్మర తనిఖీలు
- ఓపక్క శాంతిచర్చలకు ప్రజాసంఘాలు, పౌరహక్కుల సంఘాల నేతల డిమాండ్
- మరోపక్క నక్సల్స్ ఏరివేతే లక్ష్యంగా ముందుకు సాగుతున్న పోలీసులు
- తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో హైటెన్షన్

03

# ఇంటర్‌లో లాస్ట్ టెన్త్‌లో టాప్..

- ఉత్తీర్ణతలో పుంజుకున్న మానుకోట
- చివరి స్థానం నుంచి ప్రథమ స్థానానికి జిల్లా..
- హర్షం వ్యక్తంచేస్తున్న విద్యావేత్తలు
- టెన్త్ ఫలితాలు విడుదల చేసిన సీఎం రేవంత్‌రెడ్డి
- బాలురు 91.32 శాతం, బాలికలు 94.26 శాతం ..
- సబ్జెక్టుల వారీగా మార్కులు, గ్రేడ్లు వెల్లడించిన ఎస్ఎస్‌సీ బోర్డు

02

## కాంట్రాక్టు పనులు వారికో వ్యాపార మార్గం

- కాంట్రాక్టు పనుల్లో ఆ వర్గానిదే ఆధిపత్యం
- నాసిరకంగా పనులు చేపడుతున్న వైనం
- పెట్టుబడులుంటే చాలు కాంట్రాక్టర్ల అవతారం
- అధికారులతో పర్సంటేజీల పేరుతో ఒప్పందం
- అధికారుల పర్యవేక్షణ పూర్తిగా శూన్యం

04

# ఇంటర్‌లో లాస్ట్ టెన్త్‌లో టాప్..

- ఉత్తీర్ణతలో పుంజుకున్న మానుకోట
- చివరి స్థానం నుంచి ప్రథమ స్థానానికి జిల్లా..
- హర్షం వ్యక్తంచేస్తున్న విద్యావేత్తలు
- టెన్త్ ఫలితాలు విడుదల చేసిన సీఎం రేవంత్‌రెడ్డి
- బాలురు 91.32 శాతం, బాలికలు 94.26 శాతం ..
- సబ్జెక్టుల వారీగా మార్కులు, గ్రేడ్లు వెల్లడించిన ఎస్ఎస్‌సీ బోర్డు

అక్షరదర్బార్, వరంగల్: ఇంటర్ ఫలితాల్లో చివరి స్థానంలో ఉన్న మానుకోట జిల్లా టెన్త్ ఫలితాల్లో అనూహ్యంగా పుంజుకుని ఫస్ట్ ప్లేస్‌లోకి వచ్చింది. 2025 ఇంటర్ ఫలితాల్లో మహబూబాబాద్ జిల్లా విద్యార్థులు చివరి స్థానంలో నిలిచారు. ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో 48.43 శాతం ఉత్తీర్ణతతో అత్యల్ప ఉత్తీర్ణత సాధించారు. సెకండ్ ఇయర్‌లో కూడా కామారెడ్డి జిల్లాతో కలిసి చివరి స్థానంలో నిలిచింది. ఇక ఇవాళ విడుదలైన టెన్త్ ఫలితాల్లో రాష్ట్రంలో మానుకోట జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. 99.29 శాతం ఉత్తీర్ణతో టాప్ లో నిలిచింది. రెండో స్థానంలో సంగారెడ్డి జిల్లా 99.09, చివరి స్థానంలో వికారాబాద్ జిల్లా 73.97 శాతంలలో నిలిచాయి.

## మళ్లీ బాలికలే టాప్..

పదో తరగతి ఫలితాలను సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ మధ్యాహ్నం విడుదల చేశారు. సబ్జెక్టుల వారీగా ఎస్ఎస్‌సీ బోర్డు మార్కులు, గ్రేడ్లు ఇచ్చింది. పదో తరగతిలో సబ్జెక్టుల వారీగా గ్రేడ్లతోపాటు సీజీపీఏ విధానం అమల్లోకి తెచ్చింది. ఫలితాలు www.bse.telangana.gov.in వెబ్సైట్లో చూడొచ్చు. పదో తరగతి ఫలితాల్లో 92.78 శాతం ఉత్తీర్ణత సాధించారు. గతేడాది కంటే 1.47 శాతం ఎక్కువ ఉత్తీర్ణత పొందారు. ప్రైవేటు పాఠశాలల్లో 94.21 శాతం పర్సంటేజ్ సాధించారు. ప్రైవేటు పాఠశాలల్లో గతేడాది కంటే 4 శాతం ఎక్కువ ఉత్తీర్ణత సాధించారుజ. గురుకుల పాఠశాలల్లో 98.7 శాతం ఉత్తీర్ణతతో విద్యార్థులు సత్తాచాటారు. బాలురు



91.32శాతం, బాలికలు 94.26శాతం ఉత్తీర్ణత సాధించారు.



# అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

### డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు మైదం రవి

అక్షర దర్బార్,ఆత్మకూర్ : గ్రామాలలో అర్హులైన నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని బీసీ, ఎస్సీ,ఎస్టీ ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మైదం రవి డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో బడుగు బలహీన వర్గాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అధికారులు పారదర్శకంగా సర్వే నిర్వహించి, అర్హులను ఎంపిక చేయాలని కోరారు.



# కొనుగోలు కేంద్రాల పరిశీలన

అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేసి సన్న వడ్లకు రూ.500 బోనస్ రైతుల అకౌంట్లో వేయాలని కోరారు. అనంతరం రైతులను కొనుగోలు కేంద్రాలలో ఎదురవుతున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్, వంక రాజు తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల ఇన్చార్జి తహసీల్దారుగా ఇమామ్ బాబా

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండల ఇన్చార్జి తాహసీల్దార్ గా ఇమామ్ బాబా బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు తహసీల్దార్ గా పనిచేసిన పని చేసిన హేమ దీర్ఘకాలిక సెలవుపై



వెళ్లడంతో కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా కేంద్రంలో డీటీగా విధులను కొనసాగిస్తున్న ఇమామ్ బాబాను చిట్యాల ఇన్చార్జి తహసీల్దారుగా నియమించారు.



# అనుభవించు రాజా!

- లక్నవరంలో టూరిజం మేనేజర్ ఇష్టారాజ్యం
- కన్సల్టెన్సీ వ్యక్తిగా ఇక్కడ ఆంధ్రావాలా విధులు
- రాష్ట్రంలోనే సంస్థలో ఎవరికీ లేనంతగా వేతనం
- మొదటి ఐలాండ్‌లో సార్ ఆడిందే ఆట.. పాడిందే పాట
- ఆన్‌లైన్‌లో చూపకుండా ఓ గదిలో బస.. దీని చార్జి రోజుకు రూ.3 వేలు
- ప్రతిరోజు స్పీడ్ బోట్‌లో మూడో ఐలాండ్‌కు ట్రిప్స్
- బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్ కోసం వేళాపాల లేకుండా వాడకం
- సాధారణ ప్రయాణికులకు ఒక్క ట్రిప్పునకు రూ.350
- సిబ్బందితోనూ దురుసు ప్రవర్తన..
- ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన మంత్రి సీతక్క

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని ప్రఖ్యాత పర్యాటక కేంద్రమైన లక్నవరంలో టూరిజం ఆఫీసర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడనే ఆరోపణలొస్తున్నాయి. ఇక్కడ మొదటి ఐలాండ్ వద్ద మేనేజర్ తాను ఆడింది ఆట.. పాడింది పాటగా విధులు నిర్వహిస్తున్నారనే ఫిర్యాదులున్నాయి. కన్సల్టెన్సీ వ్యక్తిగా రెండేళ్లుగా పనిచేస్తున్న ఆంధ్రాకు చెందిన ఈయన.. ఈ సంస్థలో రాష్ట్రంలోనే తన స్థాయిలో మరెవరికీ లేనంతగా రూ.50 వేల వేతనం పొందుతున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం, టూరిజం కార్పొరేషన్‌లో పెద్దస్థాయిలో తనకున్న పరిచయాలతో అనుభవించు రాజా... అన్న రీతిలో డ్యూటీలో జల్సా చేస్తున్నారు. ఇప్పటికే నష్టాల్లో ఉన్న టూరిజం సంస్థను మరింత నష్టాల్లోకి నెట్టేలా వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది. ఈ క్రమంలోనే స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి సీతక్క మేనేజర్ పని తీరు బాగోలేదని టూరిజం కార్పొరేషన్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అయినా ఇప్పటికీ ఆయనపై ఎలాంటి చర్యలు లేకపోవడం చర్చనీయమైంది.

### - ఆన్‌లైన్ లో చూపకుండా ..

లక్నవరం వద్ద మొదటి ఐలాండ్ (కాకరబోడు) పర్యవేక్షణ బాధ్యతలను టూరిజం కార్పొరేషన్ నిర్వహిస్తోంది. ఈ ఐలాండ్ వద్ద పర్యాటకుల కోసం పర్యాటక సంస్థ టూరిజం కార్పొరేషన్ 16 గదులతో రెండు బ్లాకులు నిర్మించింది. వీటిలో రెండు గదులను సంస్థ ఎండీ, జిల్లా కలెక్టర్, ఇతరుల పేరుతో ఆన్ లైన్ లో చూపటం లేదు. అయితే ఈ రెండింటిలో ఒక గదిని మేనేజర్ సొంత ఇల్లులా కంటిన్యూగా వాడుకుంటున్నట్లు తెలిసింది. ఇక్కడ సంస్థ ఒక్కో గదికి అద్దె రోజుకు రూ.3 వేల చొప్పున నిర్ణయించింది. కానీ మేనేజర్ మాత్రం ఎండి, కలెక్టర్, ఇతరులకు అలాట్‌మెంట్ చేసినట్లు పేర్కొంటూ రెండు గదులను ఆన్‌లైన్‌లో చూపకుండా.. రెండేళ్ల నుంచి వీటిలో ఒక గదిలో తిష్ట వేస్తున్నట్లు సమాచారం. ఇలా ప్రతి నెల సంస్థకు రూ.వేల నష్టం కలిగిస్తున్నట్లు తెలిసింది.

### - స్పీడ్ బోట్‌లో ట్రిప్పులు..

ఇక సరస్సులోని 3వ ఐలాండ్‌ను ప్రభుత్వం ఓ ప్రైవేట్ సంస్థకు అప్పగించగా.. ఆంధ్రాకు చెందిన వ్యక్తి పర్యవేక్షణ బాధ్యతలు తీసుకున్నాడు. అయితే ఇందులోని మూడు ఐలాండ్ వద్ద ఉన్న రెస్టారెంట్‌కు ప్రతి రోజు ఉదయం బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్నం భోజనం, రాత్రి డిన్నర్ కోసం మేనేజర్ మొదటి ఐలాండ్ నుంచి సంస్థ స్పీడ్ బోట్‌లోనే ప్రయాణిస్తున్నట్లు తెలిసింది. టూరిస్టుల కోసం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే పని చేయాల్సిన స్పీడ్ బోట్ ను మేనేజర్ మాత్రం ఇష్టారాజ్యంగా వినియోగిస్తున్నాడనే ఆరోపణలున్నాయి. సాధారణ ప్రయాణికులు బోర్డులో ప్రయాణిస్తే ఒక్క ట్రిప్పునకు రూ.350 చెల్లించాల్సి ఉంటుంది.

### - సిబ్బందితోనూ దురుసు ప్రవర్తన

గతంలో మొదటి ఐలాండ్ వద్ద ఒక ప్రైవేట్ రెస్టారెంట్ ఉండగా.. నష్టాలు వచ్చాయని గత జనవరిలో అది మూతపడింది. అది మూతపడటం వెనుక ఈ మేనేజరు పాత్ర ఉందని, టూరిజం సంస్థలో ప్రైవేటు ను ప్రోత్సహించడంలో భాగంగా ఈ రెస్టారెంట్ మూతపడటానికి దోహదపడ్డారనే ఫిర్యాదు లొచ్చాయి. మూతపడిన రెస్టారెంట్ పై నిర్వహణ బాగాలేదనే ఆరోపణల వెనుక మేనేజరు ఉన్నట్లు బాధితులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని తెలిసింది. ఇదంతా 3వ ఐలాండ్ లోని రెస్టారెంట్ యజమానికి లబ్ధిచేకూర్చేందుకు ఉద్దేశపూర్వకంగా, పథకం ప్రకారం జరిగిందనే విమర్శలు వచ్చాయి. అంతేగాక.. మొదటి ఐలాండ్ వద్ద హౌస్ కీపింగ్ చేసే సిబ్బందిని దుర్భాషలాడుతున్నారని మేనేజర్ పై ఆరోపణలు ఉన్నాయి. ఆరోపణలను ఏకంగా రాష్ట్ర మంత్రి సీతక్క సైతం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ మేనేజర్‌పై ఎలాంటి చర్యలు లేకపోవడం చర్చనీయాంశమైంది.

# రైతు సంక్షేమమే లక్ష్యం

**పీసీసీ సభ్యులు పెండెం రామానంద్**

అక్షరదర్బార్,నర్సంపేట: రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. బుధవారం నర్సంపేట పట్టణానికి చెందిన విగ్నేశ్వర రైతు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారుల చేతిలో రైతులు మోస పోకుండా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఒర్సు తిరుపతి, నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి అజ్మీర మేఘ్యా నాయక్, మాజీ



మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మల పెల్లి సందీప్, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా దిలీప్ కుమార్ నాయక్

**గురువారం బాధ్యతల స్వీకరణ**

అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్ : గత మూడు సంవత్సరాలుగా భూపాల పల్లి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వహిస్తున్న రామచంద్ర రావును హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు జడ్జిగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో గతంలో పరకాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా పనిచేసిన దిలీప్ కుమార్ నాయక్ నియమకమయ్యారు. ఈ క్రమంలో ఆయన గురువారం బాధ్యతలు చేపట్టనున్నట్లు విశ్వసనీయ సమాచారం.





# ఏయ్ బిడ్డా.. ఇది నా అడ్డా!

- ఆపరేషన్ కగార్‌లో కీలక ఘట్టం ఆవిష్కృతం
- భద్రతా బలగాల ఆధీనంలోకి కర్రెగుట్టలు!
- జాతీయ జెండా ఎగురవేసి సంబురాలు
- అగ్రనేతలే లక్ష్యంగా తొమ్మిది రోజులుగా ముమ్మర తనిఖీలు
- ఓవక్క శాంతిచర్చలకు ప్రజాసంఘాలు, పౌరహక్కుల సంఘాల నేతల డిమాండ్
- మరోపక్క నక్సల్స్ ఏరివేతే లక్ష్యంగా ముందుకు సాగుతున్న పోలీసులు
- తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో హైటెన్షన్

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: ఆపరేషన్ కగార్‌లో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. శత్రు దుర్భేద్యంగా ఉన్న కర్రెగుట్టలను భద్రతా బలగాల తమ ఆధీనం లోకి తెచ్చుకున్నాయి. మావోయిస్టులకు కంచుకోటగా ఉన్న దండకారణ్యంలో పోలీసులు జాతీయ జెండా ఎగురవేశాయి. నక్సలైట్ల ఏరివేత లక్ష్యంగా వేలాది పోలీసులు తొమ్మిది రోజులుగా కీకారణ్యాన్ని జల్లెడ పడుతున్నాయి. శాంతి చర్చలు జరపాలని కోరుతూ మావోయిస్టులు, ప్రజాసంఘా లు, పౌర హక్కుల నేతలు, పలు పార్టీలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఓ పక్క విజ్ఞప్తి చేస్తున్నాయి. మరోపక్క.. కర్రెగుట్టల ప్రాంతాన్ని అష్టదిగ్బంధనం చేసిన బలగాలు ఆప్రాంతంలో మావోయిస్టులు అమర్చిన 150కిపైగా ఎల్ఈడీలను స్వాధీనం చేసుకుని నిర్వీర్యం చేస్తూ ముందుకు సాగుతు న్నాయి. దీంతో తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో హైటెన్షన్ నెలకొంది.

**గుట్టలపైకి వేలాది బలగాలు**

కర్రెగుటల్లో మావోయిస్టు నేతలను లక్ష్యంగా చేసుకొని చేపట్టిన భారీ ఆపరేషన్ బుధవారం 9వ రోజుకు చేరుకుంది. ఈ ఆపరేషన్‌లో భాగంగా ఇవాళ శిఖరం వరకు చేరుకున్న బలగాలు జాతీ య పతాకాన్ని ఎగరవేస్తూ కనిపించాయి. సీఆర్పీఎఫ్ నేతృత్వంలోని ఛత్తీస్‌గఢ్‌కు చెందిన డీఆర్జీ, బస్తర్ ఫైటర్స్, కోబ్రా బలగాలు పెద్ద సంఖ్యలో తెలంగాణ సరిహద్దులోని కొత్తపల్లి నుంచి ఛత్తీస్‌గ ఢ్‌లోని పూజారి కాంకేర్ నంబి, గల్‌గం, నడిపల్లి ప్రధాన ప్రాంతా ల్లో పెద్దఎత్తున ఆపరేషన్ చేపడుతు న్నాయి. ఈక్రమంలోనే ఈనె ల 24న జరిగిన ఎదు రుకాల్పుల్లో పీఎల్‌జీఏ మొదటి బెటాలియ న్‌కు చెందిన ముగ్గురు మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఆపరేషన్ ఇంకా ఉధృతంగా కొనసాగుతుండటంతో ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న ఆందోళన నెలకొంది.

# ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ...



అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణానికి చెందిన అరుణ ఫర్టిలై జర్ , సంజయ్ మెడికల్ స్టోర్, గంగ వాటర్ ప్లాంట్ యజ మానులు బుధవారం అక్షయ తృతీయ సందర్భంగా పరకాల బస్టాండ్ లో ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ రవిచంద్ర, డి ఐ సురేందర్, కుంకుమేశ్వర ఆలయ మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు, సంజయ్ మెడికల్ స్టోర్ సంజయ్ , గంగా వాటర్ ప్లాంట్ యజమాని లక్ష్మణ్ ఆర్టీసీ డిపో సిబ్బంది, ప్రయాణికులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో బీటెక్ విద్యార్థి మృతి

**నవాబుపేటలో విషాదఛాయలు**



అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండలం నవాబుపేట గ్రామానికి చెందిన బీటెక్ విద్యార్థి మృతి చెందాడు. గ్రామస్తుల కథనం ప్రకారం.. నవాబు పేట గ్రామానికి చెందిన కొక్కుల ఎల్లయ్య కుమారుడు కొప్పుల శివ మణికంఠ (23) హైదరాబాదులో బీటెక్ చదువుతున్నాడు. ఈ క్రమంలో మంగళ వారం రాత్రి కూలర్ లో నీళ్లు నింపుతున్న క్రమంలోనే శివ మణికంఠ విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు.

# మే డేను జయప్రదం చేయండి

**ఎంసీపీఐ(యూ) డివిజన్ కార్యదర్శి రాజా సాహెబ్**



అక్షర దర్బార్, దుగ్గొండి: మే డే దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఎంసీపీఐ(యూ) డివిజన్ కార్యదర్శి రాజా సాహెబ్ కోరారు. బుధవారం దుగ్గొండిలో జరిగిన సమావే శంలో ఆయన మాట్లాడుతూ.. మేడే దినోత్స వాన్ని పార్టీ శ్రేణులు ఎర్రజెం డాలను ఎగురవేసి ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. శ్రామిక వర్గానికి, పీడితులకు ప్రకృతి సంపదపై ప్రజలకు సమాన హక్కులు దక్కేవరకు ఎర్రజెండా నీడలో పోరాటాలు కొనసాగు తూనే ఉంటాయని అన్నారు. సమావేశంలో ఏఐసీ టీయూ జిల్లా అధ్యక్షులు ఎం.డీ మాషుక్, సదానందం, అల్లి సాహెబ్, పేరబోయిన ఐలోని, వెంకటయ్య తదిత రులు పాల్గొన్నారు.

# ఎస్సెస్సీలో 'మోడల్'విద్యార్థుల ప్రతిభ

**98.5 శాతం ఉత్తీర్ణత**

అక్షరదర్బార్, గణపురం: బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మోడల్ పాఠశాల విద్యార్థినిలు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. పాఠశాల టాపర్ గా కీర్తన 542, నాగపురి సాయి శివాని, రితికలు 538 సమాన మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచారు. పరీక్షకు 66 మంది విద్యార్థులు హాజరు కాగా 65 మంది ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణత 98.5 శాతం సాధించి నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతి చెప్పారు.



టాపర్లుగా నిలిచిన విద్యార్థినులను ఉపాధ్యాయ బృందం సన్మానించారు.

# పదో తరగతి ఫలితాల్లో ఆదర్శ ప్రభంజనం

**574 మార్కులతో టాపర్ గా సిరిచందన**



అక్షర దర్బార్, కాటారం: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండల కేంద్రంలోని ఆదర్శ హై స్కూల్ ప్రభంజనం సృష్టించింది. 574 మార్కులతో సిరి చందన స్కూల్ టాపర్ గా, మండల సెకండ్ టాపర్ గా నిలిచింది. 30 మంది విద్యార్థులు 500లకు పైగా మార్కులు సాధించి సంచలనం సృష్టించారు. టాపర్స్ గా నిలిచిన విద్యార్థులను ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత సన్మానించారు.


# సూపరింటెండెంట్ ను కలిసిన ఫార్మసీ ఆఫీసర్లు

అక్షర దర్బార్, భూపాలపల్లి : భూపాలపల్లి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ నవీన్ కుమార్ ను ఫార్మసీ ఆఫీసర్లు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. కార్యక్రమంలో ఫార్మసిస్ట్ అధికారులు సూపర్వైజర్ పద్మజాదేవి,సిడిఎస్ ఫార్మసీ ఆఫీసర్ సదయ్య,రఘుపతి స్వప్నకు మారి,పున్నం సుప్రియ,కావ్య అన్నపూర్ణ, తదితరులు కలిశారు.



# నూతన దంపతులను
# సిరికొండ ఆశీర్వాదాలు

అక్షర దర్బార్ చిట్యాల : చిట్యాల మండలంలోని పలువురు నూతన వధూవరులను ఆశీర్వదించి పలువురి కుటుంబాలను పరామర్శించి పెద్దమ్మ తల్లి దగ్గర మొక్కులు అప్పుజెప్పిన తెలంగాణ తొలి శాసనసభాపతి శాసనమండలి లో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి. బుధవారం ఆయన చిట్యాల మండలంలో పర్యటిస్తూ చల్లగరిగ గ్రామానికి చెందిన గొల్లపల్లి భద్రయ్య భారతిల కుమార్తె వివాహానికి హాజరయ్యారు నూతన వధూవరులు వరలక్ష్మి రమేష్ లను, జూకల్లో గ్రామంలో బుస్సా రవి రజిత కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులు హేమలత సత్యనారాయణ లను, తిరుమలాపూర్ గ్రామంలో మార్త అశోక్ మహేశ్వరి కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులు ధరణి ప్రశాంతులను ఆశీర్వదించారు. అనంతరం తిరుమలాపురంలో ఇటీవల మృతి చెందిన సంఘునవేని రాజయ్య కుటుంబ సభ్యుల్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఎలేటి రామయ్య పల్లి గ్రామంలో అనారోగ్యానికి గురి అయ్యి అవస్థలు పడుతున్న మర్రి రాజయ్యను పరామర్శించి తాను సహకరిస్తానని హామీ ఇచ్చారు తదనంతరం నవాబుపేట గ్రామంలో ఇటీవల కొలువై ఉన్న పెద్దమ్మతల్లి దేవాలయానికి వెళ్లి మొక్కలను సమర్పించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాలలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, రబ్బాని కొత్త శ్రీనివాస్ కన్నబోయిన అశోక్ గొల్లపల్లి రాజు సమ్మయ్య రవీందర్ జంబుల చంద్రమౌళి చిదిరాల స్కైలాబ్ గుర్రపు విజేందర్ ఇజిగిరి ఆనందం కానుగుల కొమురయ్య చేరాలా సదానందం ఎల్ఐసి కుమారస్వామి భాను కంచర్ల నాగరాజు చక్రపాణి నల్ల అశోక్ వెంకటేష్, తీగల బాలకృష్ణ మోత్కూరు సంతోష్ కుమార్ పర్లపెల్లి ఆకాష్ రాజయ్య సాదా రాజేష్ రాకేష్ పార్లపల్లి తిరుపతి సిరికొండ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## కాంట్రాక్టు పనులు వారికో
# వ్యాపార మార్గం

- కాంట్రాక్టు పనుల్లో ఆ వర్గానిదే ఆధిపత్యం
- నాసిరకంగా పనులు చేపడుతున్న వైనం
- పెట్టుబడులుంటే చాలు కాంట్రాక్టర్ల అవతారం
- అధికారులతో పర్సంటేజీల పేరుతో ఒప్పందం
- అధికారుల పర్యవేక్షణ పూర్తిగా శూన్యం




అక్షరదర్బార్, కాటారం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్ మండలాల్లోని అభివృద్ధి పనుల కాంట్రాక్టుల్లో ఓ వర్గం వ్యక్తులు ఆధిపత్యం చెలాయిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపట్టేందుకు కోట్లాది రూపాయాలు మంజూరు చేస్తూ కాంట్రాక్టులు ఇస్తుండగా ఓ వర్గానికి చెందిన వ్యక్తులు ఎలాంటి అనుభవం లేకుండానే కాంట్రాక్టర్ల అవతారమెత్తుతున్నారు. స్వతహాగా ధనబలం ఉన్న వారు కావడంతో ఆ వర్గంలోని వ్యక్తులు కాంట్రాక్టర్లుగా అవతారమెత్తి ఇష్టారీతిగా పనులు చేపడుతున్నట్లుగా తెలుస్తోంది. అభివృద్ధి పనుల కాంట్రాక్టులు వారికో వ్యాపార మార్గంగా ఎంచుకుంటూ కోట్లకు పడగలెత్తుతున్నట్లుగా చర్చ జరుగుతోంది. డ్రైనేజీ పనుల నుండి మొదలుకుని సీసీ, బీటీ రోడ్లు, బోర్లు, స్కూల్స్, అంగన్వాడీ, హాస్పిటల్స్,ఇతరత్రా భవన నిర్మాణాలతో పాటు వంతెనల కాంట్రాక్టు పనులను సైతం ఛేజిక్కించుకుని నాసిరకంగా పనులు చేపడుతున్నట్లుగా సమాచారం. కాగా పర్యవేక్షించాల్సిన సంబంధిత అధికారులకు కాస్తా పర్సంటేజీలు చెల్లిస్తూ ముందుకు సాగుతున్నట్లుగా పలువురు ఆరోపిస్తున్నారు. దీంతో సంబంధిత అధికారులు కాంట్రాక్టు పనులను కనీసం కన్నెత్తి కూడా చూడకుండా బిల్లులు చేస్తూ వారికి సహకరిస్తున్నట్లుగా బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా కాటారం మండలంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు మంజూరుకాగా ఆ వర్గానికి చెందిన కొందరు వ్యక్తులు కాంట్రాక్టర్ల అవతారమెత్తి పనులను అడ్డదిడ్డంగా చేపడుతున్నట్లుగా విమర్శలు వినిపిస్తున్నాయి.

### - నాసిరకంగా అభివృద్ధి పనులు

ఆయా మండలాల్లో అభివృద్ధి పనులను చేపడుతున్న ఆ వర్గపు కాంట్రాక్టర్లు నాసిరకంగా పనులు చేపడుతున్నారని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.కాంట్రాక్టు పనులకు వినియోగించే ఇసుక, ఇనుప రాడ్లు, మట్టి, సిమెంట్, కంకర, ఇతరత్రా వంటి సామాగ్రిల్లో చేతివాటం ప్రదర్శిస్తూ డబ్బులు మిగిలించుకుంటున్నట్లుగా ప్రచారం జరుగుతోంది.సీసీ రోడ్లు,బ్రిడ్జీలకైతే వాగుల ఇసుక,లో క్వాలిటీ సిమెంట్ బస్తాలు ఉపయోగిస్తుండగా అవి వెంటనే పగుళ్లు తేలుతూ అధ్వాన్నంగా తయారవుతున్నట్లుగా సమాచారం. ఇక నీటి సౌకర్యాల కోసం ప్రభుత్వం మంజూరు చేసిన బోర్ల కాంట్రాక్టుల్లోనూ ఇదే తంతు జరిగినట్లుగా తెలుస్తోంది. అలాగే అవసరమైన చోట సీసీ రోడ్లు,డ్రైనేజీ, బోర్లు వేయాల్సింది ఉండగా వారికి నచ్చిన దగ్గర రోడ్లు,డ్రైనేజీలు నిర్మిస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కాంట్రాక్టు తీసుకున్నామా రెండు రోజుల్లో పూర్తి చేశామా అనే చందంగా సదరు వర్గానికి చెందిన కాంట్రాక్టర్లు వ్యవహరిస్తున్నారంటూ ప్రజలు మండిపడుతున్నారు.

### సంబంధిత అధికారుల పర్యవేక్షణ కరువు

ప్రభుత్వం నుండి మంజూరైన అభివృద్ధి కాంట్రాక్టు పనుల తీరుని సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడూ పర్యవేక్షించాల్సింది ఉండగా అవేం తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తోంది.సదరు అధికారులకు కాంట్రాక్టర్లు పర్సంటేజీలతో పాటు వారానికోసారి నాటుకోడి,మందుతో కూడిన విందు ఇస్తుంటారని బయట టాక్ నడుస్తోంది.ఈ క్రమంలో అధికారులు పట్టించుకోకపోగా ప్రజావసరాలైన అభివృద్ధి నిర్మాణాలు నెలల వ్యవధిలోనే పగుళ్లు తేలుతూ కూలిపోతున్నాయనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి.ఇదేంటని ఎవరూ ప్రశ్నించేవారు లేకపోవడంతో సదరు కాంట్రాక్టర్లు ఆడిందే ఆటగా పాడిందే పాటగా నడస్తున్నట్లుగా సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.



# ఘనంగా కాటమయ్య
# ఉత్సవాలు

### పాల్గొన్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

అక్షర దర్బార్, తొర్రూరు : తొర్రూరు మండలంలోని అమ్మాపురం గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్యదైవం శ్రీ కంఠమహేశ్వర స్వామి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. వేడుకలకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అమ్మాపురం గ్రామ అభివృద్ధికి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి, అమ్మాపురం మాజీ ఎంపీటీసీ ముద్దం విక్రమ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జూలూరి జగన్, మార్క శ్రీనివాస్ గౌడ్, ఏనుగంటి సత్తయ్య, గూడెల్లి సోమ నరసయ్య, గౌడ సర్పంచ్ మార్క శ్రీనివాస్ గౌడ్, పెద్ద గౌడ గట్టు నవీన్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సెస్సీ ఫలితాలు విడుదల

అక్షర.దర్బార్ ,దుగ్గొండి: పదో తరగతి పరిక్షా ఫలితాలలో గిర్ని బావి మహాత్మ జ్యోతిబాపూలే బిసి గురుకుల పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. అడ్డగట్ల అక్షయ్ 600 మార్కులకు 577 మార్కులతో, తోట రామ్ చరణ్ 569 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. గురుకులం నుండి 74 మంది విద్యార్థులు హాజరవగా 73 మంది ఉత్తీర్ణత సాధించి 99శాతం ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ ఓదెల మల్లయ్య, ఏటీపీ సతీష్, డిప్యూటీ వార్డెన్ శ్రీలత అభినందించారు.

### గీతాంజలి డిజి స్కూల్ ప్రభంజనం

అక్షరదర్బార్,నర్సంపేట : నర్సంపేట పట్టణ చెందిన గీతాంజలి స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించారు. నర్సంపేట డివిజన్లో అత్యధికంగా 585 మార్కులతో జి. మహతి మొదటి స్థానాన్ని , 575 మార్కులతో బి కార్తీక్ రెండవ స్థానాన్ని, వి .ప్రీతం రాజ్ 567మార్కులతో మూడవ స్థానం పొందాడు. 550 మార్కులకు పైగా 20 మంది, 500 నుండి 549 మధ్య 33 మంది విద్యార్థులు మార్కులు సాధించారు. గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ వేములపల్లి సుబ్బారావు, ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ అభినందించారు.

### 99.67 ఉత్తీర్ణత.

అక్షర దర్బార్ మొగుళ్లపల్లి: ఎస్సెస్సీ ఫలితాల్లో మొగుళ్ళపల్లి మండలం 99.62% ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ లింగాల కుమారస్వామి తెలిపారు. మండలంలో 263 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 262 మంది ఉత్తీర్ణులు కాగా మొగుళ్ళపల్లి మండలంలో ఒకరు ఫెయిల్ అయినట్లు పేర్కొన్నారు. ఎం జె పి గురుకుల పాఠశాల 563 మార్కులతో మొదటి స్థానంలో, జడ్పీహెచ్ఎస్ ఇస్సిపేట పాఠశాల 558తో రెండో స్థానంలో, కేజీబీవీ మొగుళ్లపల్లి 556తో మూడో స్థానంలో నిలిచింది.

### మెరిసిన 'సిద్ధార్థ' విద్యార్థులు

అక్షర దర్బార్, తొర్రూరు: పదో తరగతి ఫలితాల్లో స్థానిక సిద్ధార్థ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. 10 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించగా, 10 మంది విద్యార్థులు 400 మార్కులకు పైగా సాధించారు. శ్రీహర్ష మొదటి స్థానంలో నిలవగా, అక్షిత్ ద్వితీయ స్థానంలో, గంగోత్రి తృతీయ స్థానంలో నిలిచారు. ప్రతిభ చాటిన విద్యార్థులను చైర్మన్ ముత్తినేని సోమేశ్వర రావు, కరస్పాండెంట్ జయ ప్రకాష్ అభినందించారు.

### శారద స్కూల్ వంద శాతం ఉత్తీర్ణత.

అక్షర దర్బార్, పరకాల : పరకాల శారదా విద్యార్థులు వందశాతం ఉత్తర్ణత సాధించినట్లుహెచ్ఎం మార్క సత్యనారాయణ తెలిపారు. 500 వందలకు పైగా మార్కులు 60 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను మార్క సత్యనారాయణ అభినందించారు.



# ప్రతి ఉద్యోగికి పదవి
# విరమణ సహజం

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదల్ల యాదవ రెడ్డి

అక్షర దర్బార్, తొర్రూరు : ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజం అని మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదల్ల యాదవ రెడ్డి అన్నారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఏఈఈ) పోతుల వేంకటేశ్వర రెడ్డి పదవీ విరమణ కార్యక్రమం బుధవారం మండలంలోని రెడ్డి గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. వెంకటేశ్వర రెడ్డి- ఉర్మిళా దంపతులను యాదవ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం సహచర ఉద్యోగులు, స్థానికులు, శ్రేయోభిలాషులు శాలువా, పూలమాలలతో సత్కరించి గౌరవించారు. కార్యక్రమంలో నెల్లికుదురు మాజీ జెడ్పీటీసీ హెచ్. వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాయిని శ్రీపాల్ రెడ్డి, మదనతుర్తి మాజీ సర్పంచ్ వలబోజు వెంకటేశ్వర్లు, బక్కీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌కు ఆ హక్కులేదు

- ప్రతిపక్షం కూడా బలంగా ఉండాలి
- మరో పదేండ్లు మాదే అధికారం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాట్ కామెంట్స్

అక్షరదర్బార్, హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత, విపక్ష నేత కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాట్ హాట్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ చేసిన కామెంట్స్‌కి ఘాటైన వ్యాఖ్యలతో ధీటైన జవాబిచ్చారు. బుధవారం ఓ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఎన్ని బస్సులు కావాలంటే.. అన్ని బస్సులు ఇవ్వాలని చెప్పామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం కూడా బలంగా ఉండాలని సీఎం అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్ సభలో ప్రభుత్వానికి ఏవైనా సూచనలు.. సలహాలు ఇస్తారని భావించామని.. కానీ అలా జరగలేదన్నారు.

## చర్చకు సిద్ధమా ?

ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రతిపక్ష పాత్ర పోషించడం లేదని.. ఆ పార్టీ నేతలకు ప్రజా సమస్యలు పట్టవా అని ప్రశ్నించారు. ప్రజాసమస్యలను పట్టించుకోకుండా.. ఫాంహౌస్‌లో ఉంటూ.. రాబోయే తరాలకు ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారని కేసీఆర్‌ను సీఎం ప్రశ్నించారు. వచ్చే పదేళ్లు తామే అధికారంలో ఉంటామని.. కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితం అవుతారన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను.. గత పదేళ్ల కోతుల గుంపునకు ఇచ్చినట్లైందంటూ సీఎం తీవ్ర విమర్శలు చేశారు. ఏ అంశంపై నైనా చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్న సీఎం రేవంత్.. కేసీఆర్ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. తెలంగాణను ఇచ్చింది కాంగ్రెస్ కాదా అని ప్రశ్నించారు. కేసీఆర్ ఉద్యోగం ప్రజలు ఎందుకు పీకేశారో అర్థం కాలేదా అని అన్నారు.







# తిష్ట!

## కేటీపీపీలో పాతుకుపోయిన పలువురు ఇంజనీర్లు

- విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమైనప్పటి నుంచీ కొందరు ఇక్కడే
- దశాబ్దానికిపైగా ఒకే స్థానంలో మరికొందరు
- అన్నీ తామై వివిధ విభాగాల్లో ఇష్టారాజ్యం
- స్థానచలనం లేని ఇంజనీర్లపై ఆరోపణలు.. విచారణ
- అదనపు ఆదాయం కోసం కొందరు 'రియల్' బిజినెస్
- తాజా పరిణామాలతో 'అక్షరదర్బార్'లో వరుస కథనాలు

అక్షరదర్బార్, వరంగల్
భూపాలపల్లి చెల్పూర్ వద్ద గల కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ (కేటీపీపీ)లో వివిధ స్థాయిల ఇంజనీర్లు పలువురు పాతుకుపోయారు. కేటీపీపీలోని ఆయా విభాగాలలో సుదీర్ఘకాలం నుంచి కీలకమైన స్థానాల్లో తిష్ట వేశారు. అన్నీ తామై తమ దారి రహదారి అనే రీతిలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. కేటీపీపీలో విద్యుత్తు ఉత్పత్తి మొదలైనప్పటి నుంచి కొందరు ఇంజనీర్లు ఇక్కడే పనిచేస్తుండగా.. మరికొందరు ఇంజనీర్లు దశాబ్దానికిపైగా కేటీపీపీలో విధులు నిర్వహిస్తున్నారు. వీరిలో కొందరిపై తమ స్వప్రయోజనాల కోసం విద్యుదుత్పత్తిసంస్థ (జెన్ కో)కు నష్టం కలిగిస్తున్నారని, అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలు వచ్చాయి. కొన్ని విభాగాల్లో సదరు ఇంజనీర్లపై వచ్చిన ఆరోపణల మేరకు సంస్థ విచారణ కూడా చేపట్టింది. అంతేకాదు అదనపు ఆదాయం కోసం కొందరు ఇంజనీర్లు రియల్ ఎస్టేట్ బిజినెస్ చేస్తున్నారనే ఫిర్యాదులూ ఉన్నాయి. స్థానచలనం లేని ఇంజనీర్లు కొందరు ఒకే పోస్టులో ఏళ్ల తరబడి కొనసాగుతుండటం విశేషం. కేటీపీపీలో కిందిస్థాయిలోని ప్లాంట్ అటెండెంట్ (పీఏ), జూనియర్ ప్లాంట్ అటెండెంట్ (జేపీఏ)లను బదిలీ చేస్తున్న సంస్థ చాలా కాలంగా ఇక్కడ పనిచేస్తున్న ఇంజనీర్లను ట్రాన్స్ ఫర్ చేయకపోతుండటం చర్చనీయాంశమైంది. తాజాగా జెన్ కో సీఎండీగా హరీశ్ నియామకమైన నేపథ్యంలో కేటీపీపీలో పాతుకుపోయిన ఇంజనీర్ల బదిలీ అంశంపై మరోసారి చర్చ తెరపైకి వచ్చింది. ఈ క్రమంలో సుదీర్ఘకాలం నుంచి కేటీపీపీలో తిష్ట వేసిన ఇంజనీర్ల వ్యవహారంపై 'అక్షరదర్బార్' లో వరుస కథనాలు.



## భూభారతితో శాశ్వత పరిష్కారం

- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
- నెక్కొండ, నర్సంపేట, నల్లబెల్లిలో అవగాహన సదస్సులు




అక్షర దర్బార్, నెక్కొండ/నర్సంపేట/నల్లబెల్లి : రాష్ట్రంలో భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన చట్టం భూభారతి అని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. బుధవారం నెక్కొండ, నర్సంపేట, నల్లబెల్లి మండల కేంద్రాల్లోని రైతు వేదికలలో రైతులు, ప్రజలకు భూ భారతి అమలుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరినప్పుడే దానికి సార్థకత ఏర్పడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరికీ మంచి జరగాలనే సదుద్దేశంతో భూభారతి పోర్టల్‌ను తీసుకొచ్చామని తెలిపారు. భూ భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో జిల్లాలోని అన్ని మండలాల్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు.

### రైతులకి పూర్తి భరోసా: కలెక్టర్ సత్య శారద

ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని రూపొందించిందని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా రైతులు తమ భూముల సమస్యలు సులువుగా పరిష్కరించుకోవచ్చన్నారు. భూ భారతి చట్టంపై రైతులకు ఉన్న సందేహాలను నివృత్తి చేయడానికే అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా, జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి గోవింద రాజన్,వ్యవసాయ సహాయ సంచాలకులు దామోదర్ రెడ్డి, ఆర్డీఓ ఉమారాణి, తహసీల్దార్ లు ఎంపిడివో లు , పిఏసీఎస్ చైర్మన్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా కులగణన

- కేంద్ర క్యాబినెట్ సంచలన నిర్ణయం
- కాంగ్రెస్ విజయమన్న పీసీసీ చీఫ్

అక్షరదర్బార్, హైదరాబాద్: కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్త కులగణనకు ఆమోదం తెలిపింది. జనాభా లెక్కలతోపాటే కులగణన చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించింది. పహల్గాం ఉగ్రదాడిపై పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్‌పై చర్చించేందుకు ఇవాళ రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశమైంది. ఈ సందర్భంగా వచ్చే జనాభా లెక్కలతోపాటే కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకుందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలు కులగణన చేపట్టాయని అశ్వినీ వైష్ణవ్



తెలిపారు. వాటిలో కొన్ని రాష్ట్రాలు రాజకీయ సాధనంగా కులగణనను వాడుకున్నాయని ఆయన ఆరోపించారు. కాగా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలంటూ ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ సహా పలు పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే ఆ డిమాండ్‌లను ఇన్ని రోజులుగా కేంద్రం పక్కన పెడుతూ వస్తున్నది. ఈ క్రమంలో ఇవాళ కులగణనకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలుపడం సంచలనంగా మారింది.

### కాంగ్రెస్ విజయం: సురేఖ

దేశానికి దిక్సూచిగా నేడు తెలంగాణ నిలిచిందని, కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేసే జనాభా లెక్కల్లో కుల గణన చేస్తామనడం తెలంగాణ ప్రభుత్వ విజయమని టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ తోపాటు మంత్రులు, ఎమ్మెల్యేలు అన్నారు. ఈమేరకు మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఒత్తిడితోనే కేంద్ర ప్రభుత్వం కులగణనకు అంగీకారం తెలిపిందని అన్నారు. ఇది తమ నాయకుడు రాహుల్ గాంధీ ఆశ, ఆశయమని, తమ రాష్ట్ర ప్రభుత్వ పెద్దల కృషి అని సురేఖ అభిప్రాయపడ్డారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం అన్నారు. ఈ పరిణామాల పట్ల ఒక బీసీ బిడ్డగా... బీసీ మంత్రిగా ఎంతగానో సంతోష పడుతున్నట్లు ఆమె వ్యాఖ్యానించారు.


Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278 ★ RNI NO. TELTEL/2022/81915